క్లుప్తంగా

నివాళి



ఖానాపురం: మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఎద్దు చిన్న వీరయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందగా ఆయన మృతదేహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరామనర్సయ్య, తదితరులు పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు హరిబాబు, ఎంపీటీసీ పూల్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రాయపర్తి: మండలంలోని కొత్తరాయపర్తికి చెందిన గారె నక్క సాయిలు, గారె ఉప్పలయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను యువశక్తి యువజన సంఘం సభ్యులు శనివారం పరామర్శించారు. అనంతరం రెండు కుటుంబాలకు రూ.11,700 సాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గారె నర్సయ్య, యువశక్తి సంఘం నాయకులు గారె బాబు, పరమేశ్వర్, వెంకన్న, కుమార్, సందీప్, మహేందర్, మధు, నరేశ్, బాబు, రాజు, రామకృష్ణ, అనిల్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య స్నేహితుడికి సాయం



దుగ్గొండి: మండలంలోని నాచినపల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 1998–99 విద్యా సంవత్సరంలో తమతో కలిసి టెన్త్ చదువుకున్న బాల్య స్నేహితుడికి ఆ బ్యాచ్ మిత్రులు వైద్యం కోసం సాయం అందించారు. ఆ స్కూల్‌లో 1998–99లో టెన్త్ చదువుకున్న తాటికాయల కుమారస్వామి లివర్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నాడు. పేదరికం నేపథ్యంలో వైద్యం చేయించుకునేందుకు డబ్బు లేకపోవడంతో ఇంటి వద్దే ఉంటున్న విషయం తెలుసుకున్న అతడి టెన్త్ నాటి మిత్రులు శనివారం ఆయన్ను ఇంటి వద్ద కలిసి పరామర్శించారు. అంతా కలిసి రూ.15 వేల సాయం అందించారు. తదుపరి ఖర్చుల కోసం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కిట్స్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.శ్రీనివాస్, ముల్క రమేశ్, శ్రీరామోజు రమేశ్, సామల సంతోశ్, పుట్టపాక రవీందర్, మదార్, గాదం అనిల్, శివకుమార్, రాజు, బండి కిరణ్, రాస కిరణ్, ప్రసాద్, రవీందర్, రాజేందర్, మాధవి, రజిత, విజయలక్ష్మీ, కీర్తి, కల్పన పాల్గొన్నారు.

‘యూత్’కు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

పర్వతగిరి: గత తొమ్మిదేళ్లు అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ ఆ పార్టీ అధిష్టానాన్ని కోరారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలో ఉన్నప్పుడు యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహించగా నాటి అధికార పార్టీ అరాచకాలకు పాల్పడిందని, తప్పుడు కేసులు బనాయించిందని వాపోయారు. తొమ్మిదేళ్లు అనేక కష్టనష్టాలను ఎదుర్కొని పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావడంలో రాత్రింబవళ్లు యూత్ కాంగ్రెస్ నాయకులు పని చేశారని చెప్పారు. యూత్ కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు.

సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి

తొర్రూరు: విద్యార్థులు చదవుకునే వయసులో సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సీఐ సత్యనారాయణ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట హైస్కూల్‌లో కల్చరల్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కరస్పాండెంట్ మధుకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి

దామెర: ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని రెడ్‌క్రాస్ చైర్మన్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ల్యాదెళ్ల ఎస్సీ కాలనీలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతినెలా పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, కోశాధికారి పాపిరెడ్డి, డాక్టర్లు మదన్‌మోహన్, తాహెర్ మసూద్, నితీన్‌చందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట: దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే



పర్వతగిరి: కల్లెడలో మాట్లాడుతున్న ఏఓ



సంగెం : దరఖాస్తులు ఇస్తున్న అధికారులు

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన

నర్సంపేట/నర్సంపేట రూరల్/చెన్నారావుపేట/దుగ్గొండి : ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే ప్రజా పాలన తీసుకొచ్చిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని చెన్నారావుపేట, దుగ్గొండి, నర్సంపేట మండలాల్లో శనివారం నిర్వహించిన గ్రామ, వార్డు సభల్లో ఆయన మాట్లాడారు. నర్సంపేట మునిసిపల్ కమిషనర్ వెంకటస్వామి, చెన్నారావుపేట తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీఓ శ్రీధర్‌రాజు, జెడ్పీటీసీ పత్తినాయక్, స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, నర్సంపేట తహసీల్దార్ విశ్వప్రసాద్, దుగ్గొండి తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఎంపీడీఓ కృష్ణప్రసాద్, సీఐ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: మండలంలో ప్రజా పాలన సభలు శనివారం కొనసాగాయి. కట్ర్యాల గ్రామానికి చెందిన ప్రస్తుత సర్పంచ్ గుజ్జ సంపత్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు జడ సతీష్, బుర్ర వెంకటరమణ, తదితర తెలంగాణ ఉద్యమకారులు సైతం దరఖాస్తులు అందజేశారు. కట్ర్యాలలో దరఖాస్తులు అందలేదంటూ పలువురు ఆందోళనకు దిగారు. పంచాయతీ కార్యదర్శిని, సర్పంచ్‌ను నిలదీశారు. ఫారాలు తెప్పించి ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది.

సంగెం: మండలంలోని గుంటూరుపల్లి, లోహిత, పెద్దతండ, సోమ్లతండాల్లో సభలు జరిగాయి. ఇప్పటివరకు మండలంలో 4,432 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీఓ రవీందర్ ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్‌లు జ్యోతి, రాజేశ్వరీ, రవి, మంగ్యానాయక్ ఎంపీటీసీ దుర్గారావు, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీఓ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ: మండలంలోని సాయిరెడ్డిపల్లి, దేవునితండా, అప్పల్‌రావుపేట, నెక్కొండ తండా, సీతారాంపురం, హరిచంద్రు తండా, నక్కలగుట్ట తండా గ్రామాల్లో జరిగిన సభల్లో టీమ్ లీడర్లు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో టీమ్ లీడర్లు శ్రీనివాసరావు, రాజ్‌కుమార్, నాగరాజు, పర్వీన్ కౌసర్, తదితరులు పాల్గొన్నారు.



ఖానాపురం: దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీడీఓ



రాయపర్తి: దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీడీఓ



నల్లబెల్లి: దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్



నెక్కొండ: దరఖాస్తులు స్వీకరిస్తున్న టీమ్ లీడర్లు



వర్ధన్నపేట: దరఖాస్తులు ఇస్తున్న ఉద్యమకారులు

ఖానాపురం: మండలంలోని చిలుకమ్మనగర్, చిలుకమ్మతండా, బండమీది మామిడితండా, అయోధ్యనగర్ గ్రామాల్లో సభలు జరగ్గా ప్రజల నుంచి తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ సుమనవాణి, అధికారులు అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నల్లబెల్లి: మండలంలోని రాంతీర్థం, మూడుచెక్కలపల్లి, కొండాయిల్‌పల్లి గ్రామాల్లో సభలు జరిగాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేశ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయ్‌కుమార్, ఎంపీఓ కూచన ప్రకాశ్, సర్పంచ్‌లు కలకోటి కిరణ్, పూల్‌సింగ్, మామిండ్ల మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ దేవ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి: మండలంలోని సీకెతండా, ఏబీతండా, దౌలత్‌నగర్, ఇస్లావత్‌తండా, కొంకపాక, జమాల్‌పురం, కల్లెడ, ముంజాలకుంటతండా గ్రామాల్లో సభలు కొనసాగాయి. కల్లెడలో ఏఓ ప్రశాంత్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

రాయపర్తి: మండలంలోని కాట్రపల్లి, పెర్కవేడు, మైలారం, కొండూరు గ్రామాల్లో సభలను ప్రారంభించినట్లు జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ గుగులోతు కిషన్ తెలిపారు. కార్యక్రమాల్లో సర్పంచ్ చిన్నాల తారశ్రీ రాజబాబు, ఎంపీటీసీలు బండి అనూష రాజబాబు, గాడిపెల్లి వెంకన్న, ఉపసర్పంచ్ బాద సారయ్య, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్ నాయక్, విజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, మునిత, రవీందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, చిర్ర శ్రీధర్, బీరం వెంకట్‌రెడ్డి, గాడిపెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



గీసుకొండ : ఉపాధ్యాయులతో ధర్మతేజ



నెక్కొండ: విద్యార్థులతో నాగార్జున్‌రెడ్డి, ఇతరులు

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ పరిధిలోని మొగిలిచర్ల గ్రామంలోని ప్రభుత్వ జెడ్పీ హైస్కూల్ విద్యార్థి ఆడెపు ధర్మతేజ జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్టు హెచ్‌ఎం పాలెపాక అనిత, పీఈటీ భీమగాని ముఖర్జీ తెలిపారు. ధర్మతేజను పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం, పీఈటీ, ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు శనివారం అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం, పీఈటీ వివరాలు వెల్లడించారు. ధర్మతేజ పదో తరగతి చదువుతూనే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన అండర్ 17 విభాగంలో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికైనట్టు తెలిపారు. జనవరి 2 నుంచి బిలాస్‌పూర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వెళ్లడానికి ధర్మతేజకు పలువురు ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు రూ.4 వేల సాయం అందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు..

నెక్కొండ: మండల కేంద్రంలోని విద్యోదయ, సెయింట్ థెరిస్సా హైస్కూళ్ల విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు చల్లా నాగార్జున్‌రెడ్డి, చల్లా యాకూబ్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయా పాఠశాలల్లో కరస్పాండెంట్లు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు శనివారం అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్లు నాగార్జున్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి మాట్లాడారు. ఈనెల 27న హనుమకొండ జిల్లా కేంద్రంలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్‌ఎస్)లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో తమ పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారని తెలిపారు. జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ సూర్యారావు, సెలక్షన్ కమిటీ మెంబర్ లిల్లీ విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారని చెప్పారు. నేడు (ఈనెల 31), రేపు (జనవరి 1) తేదీల్లో నల్గొండ జిల్లాలోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల డైరెక్టర్లు పారిజాతం, మమత, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి: స్పందనను అభినందిస్తున్న టీచర్లు

గణిత పోటీలకు..

రాయపర్తి: మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ టెన్త్ విద్యార్థిని ఐత స్పందన జిల్లాస్థాయిలో జరిగిన గణిత పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు హెచ్‌ఎం గారె కృష్ణమూర్తి తెలిపారు. మండల కేంద్రంలోని ఆ స్కూల్‌లో స్పందనతోపాటు గణిత ఉపాధ్యాయుడు ఎస్‌వీబీ.శర్మను శనివారం అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కృష్ణమూర్తి మాట్లాడారు. గణిత ఫోరం ఆధ్వర్యంలో నర్సంపేటలో నిర్వహించిన జిల్లాస్థాయి గణిత పోటీల్లో స్పందన ప్రతిభ చాటిందని చెప్పారు. రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.మమత, ప్రభాకర్, రోహిణి దేవి, సీఆర్పీ స్వర్ణలత, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి



నర్సంపేట : మీ సేవ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు నర్సంపేట, ఖానాపురం, నెక్కొండ మండల కేంద్రాల్లోని మీసేవ కేంద్రాలను శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ సేవ కేంద్రాల నిర్వాహకులు ప్రజల నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీఎస్ పీఎస్ అధికారులు రాకేష్, మీసేవ వీఎల్‌ఈ సలీంజాఫర్ పాల్గొన్నారు.

కాపరిపై తేనెటీగల దాడి

వర్ధన్నపేట: వర్ధన్నపేటకు చెందిన గొర్రెల కాపరి బేతి కొమురయ్య శనివారం తన గొర్రెలను మేపుతున్న క్రమంలో తేనెటీగలు దాడి చేశాయి. కొమురయ్య గొర్రెలను మేపుతున్న సమయంలో తేనెటీగలున్న చెట్టు కింద గుర్తు తెలియని వ్యక్తులు మంట పెట్టడంతో తేనెటీగలు కొమురయ్యపై దాడి చేసినట్టు తెలుస్తోంది. అస్వస్థకు గురైన కొమురయ్యను పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నల్లబెల్లి: స్థానిక సీఎస్‌ఐ చర్చి పరిశుద్ధ తోమా దేవాలయం-2024 క్యాలెండర్‌ను ఆలయ నిర్మాణదామ డాక్టర్ నాగేల్లి సామెల్, సంఘ కాపరి రెవరెండ్ ఈపీ.ప్రసాద్‌తో కలిసి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాస్టెటరీ సెక్రటరీ నాగేల్లి ప్రకాశ్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌లో తనిఖీ

గూడూరు: మండలంలోని ఊట్ల మట్టెవాడ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను జిల్లా పాఠశాల ప్యానల్ టీం సభ్యులు శనివారం తనిఖీ చేశారు. పరిశుభ్రత, ఆహారం, విద్యాబోధన, తదితరాలపై పరిశీలించారు. కార్యక్రమంలో ప్యానల్ టీం హెచ్‌ఎం శర్మ, ఈరూలాల్, హీరాసింగ్, స్వామి, అనురాధ, రమణ, డిప్యూటీ వార్డెన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కులవృత్తుల అభివృద్ధే లక్ష్యం

● కేంద్ర మంత్రి బీఎల్.వర్మ

గీసుకొండ : కులవృత్తుల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి బీఎల్.వర్మ అన్నారు. గ్రేటర్ 16వ డివిజన్ ధర్మారంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం జరిగిన జిల్లా పదాధికారులు, ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, జిల్లా ఇన్‌చార్జి కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, నాయకులు ఎడ్ల అశోక్‌రెడ్డి, ఉమారాణి, కడియం కల్యాణ్, రత్నం సతీష్, కుసుమ సతీష్, చిటురి అశోక్, గట్టికొప్పుల రాంబాబు, తిరుపతిరెడ్డి, డివిజన్ అధ్యక్షురాలు గోదాసి అశ్విని, జిల్లా కార్యాలయ కార్యదర్శి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బీఎల్.వర్మ

అయ్యప్ప ఆలయంలో అభిషేకాలు



నర్సంపేట : అన్నదానాన్ని ప్రారంభిస్తున్న దాత



గీసుగొండ: గ్రామస్తులతో బాలకిశోర్‌రెడ్డి

నర్సంపేట: పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి ఆలయంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో శనివారం అభిషేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాసరి సుదర్శన్‌రెడ్డి అరుణ దంపతులు అయ్యప్ప స్వాములు, భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేశారు. అర్చకులు దేవిష్ మిశ్రా, నిరాకర సాహూ అయ్యప్పస్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్‌రెడ్డి, బాల్నె సర్వేశం, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, శింగిరికొండ వేణుగోపాల్, పాలకుర్తి శ్రీనివాస్, దొడ్డ వేణు, మల్యాల రాజు, ఆకుల ప్రభాకర్, భరత్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.5 లక్షల సాయం

గీసుకొండ: మండలంలోని రాంపురంలోని అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణం, అభివృద్ధి కోసం రూ.5 లక్షల సాయం అందిస్తానని మనుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆలయాన్ని సందర్శించి పరిశీలించి ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులతో మాట్లాడారు. మరియాపురం లూర్థుమాత చర్చి నుంచి ప్రధాన రోడ్డు వరకు రహదారి నిర్మాణానికి, లలిత మాత ఆలయంలో ధ్వజస్తంభ ఏర్పాటుకు సాయం అందించనున్నట్టు బాలకిశోర్‌రెడ్డి చెప్పారు. బాలకిశోర్‌రెడ్డిని సర్పంచ్ గాజర్ల గోపి, ఉపసర్పంచ్ కుమారస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ తాబేటి వెంకటేశ్వర్లు, మండల నాయకుడు రడం భరత్ అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

పల్లెలకు చేరుతున్న ‘రామ’ అక్షింతలు



నర్సంపేట:అక్షింతలతో బయల్దేరుతున్న సభ్యులు



నెక్కొండ : అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

నర్సంపేట: అయోధ్యలోని రామ మందిర అక్షింతలు పల్లెలకు చేరుతున్నాయి. ఆ రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ ద్వారా పూజించబడ్డ అక్షింతలు పట్టణంలోని రామాలయానికి శనివారం చేరుకున్నాయి. ఈ సందర్భంగా పూజారి నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ క్షేత్ర టస్ట్ నర్సంపేట సంచలన సమితి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల సంచాలన సమితిల ప్రతినిధులకు అక్షింతలు అందజేశారు. అనంతరం గ్రామాల సంచాలన సమితిల ప్రతినిధులు రామాలయం నుంచి శోభాయాత్రగా పల్లెలకు బయల్దేరారు. జనవరి 1 నుంచి 15వ తేదీ వరకు గడపగడపకు అక్షింతలతోపాటు రామ మందిర చిత్రపటం, నివేదన పత్రం అందజేస్తామని ట్రస్ట్ నర్సంపేట సమచాలన సమితి ప్రతినిధులు మీడియాకు వెల్లడించారు. అన్ని గ్రామాల్లోనూ భక్తులు అక్షింతల వితరణ మహోత్సవంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సంచాలన సమితి ప్రముఖులు, ఆలయ పూజారి, వివిధ హిందూ సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

అక్షింతల ఊరేగింపు

నెక్కొండ: అయోధ్య రామానంద తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చేరుకుని శ్రీరాముని అక్షింతలను శ్రీరామచంద్రమూర్తి పల్లకి సేవలో శనివారం ఊరేగించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడారు. స్థానిక రామలింగేశ్వరాలయానికి ఇటీవల అక్షింతలు వచ్చాయని చెప్పారు. త్వరలోనే గ్రామాల్లో ప్రజలకు అందజేస్తామని తెలిపారు. ప్రతి గడపకూ రాముని అక్షింతలు చేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు వివరించారు. శోభాయాత్రను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజీనామా

నర్సంపేట: జనసేన పార్టీకి ఆ పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేరుగు శివకోటి యాదవ్ రాజీనామా చేశారు. పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధినాయకత్వ వ్యవహార శైలి, తప్పిదాలతో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని రాజీనామా చేసినట్లు తెలిపారు. తొలిసారిగా కార్యకర్తగా పార్టీ జెండా పట్టి అనేక సామాజిక, ప్రజాసేవా కార్యక్రమాల ద్వారా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లినట్టు తెలిపారు. పలు ప్రత్యేక కారణాలతో తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. రాజీనామా లేఖను పవన్‌కళ్యాణ్‌కు, కేంద్ర కార్యాలయానికి పంపినట్లు వివరించారు. తనతోపాటు నియోజకవర్గంలోని ఆరు మండలాల ముఖ్య నాయకులు పదవులకు, పార్టీకి రాజీనామా చేసినట్టు తెలిపారు. తనకు తోడుగా నిలిచిన జన సైనికులకు అందుబాటులో ఉంటానన్నారు. సమావేశంలో నాయకులు వంగ మధు, ఓర్సు రాజేందర్, కుండే రాజ్‌కుమార్, గంగుల రంజిత్, సుధగాని ప్రదీప్, భీముడు సందీప్‌రెడ్డి, గాండ్ల అరుణ్, ఎలబోయిన డేవిడ్, షేక్ హుస్సేన్, రాసమల్ల పవన్‌కల్యాణ్, బొబ్బ పృద్వీ, కొలువుల కార్తీక్, ఉడుగుల క్రాంతి, కొమ్మ బిరాన్, అందె రంజిత్, రాపోలు సురేశ్, టేకుల రవి, పోషాల కార్తీక్, గద్దల కిరణ్, మిలాన్, రవి, కోల మౌనిక, లహరి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శివకోటి యాదవ్

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలి

రాయపర్తి: రానున్న పార్లమెంటరీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కందికట్ల విజయ్ కోరారు. మండలంలోని కొత్తూరు గ్రామానికి వచ్చిన సందర్భంగా కేంద్ర మంత్రి బీఎల్.వర్మకు ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం వినతిపత్రం అందించారు. అనంతరం విజయ్ మాట్లాడారు. త్వరలో బిల్లు ఆమోదించేలా చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కందికట్ల శ్రీనివాస్, కందికట్ల యాకయ్య, కందికట్ల హరిబాబు, చినపెల్లి రమేశ్, కందికట్ల దిలీప్, కందికట్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కరోనాపై అప్రమత్తంగా ఉండండి

నర్సంపేట రూరల్ : కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్‌ఆర్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ కోరారు. పట్టణంలోని జిల్లా ఆస్పత్రి ఆవరణలో ఆ సంస్థ ఆధ్వర్యంలో పలువురికి రాజశేఖర్ సర్జికల్ మాస్కులను శనివారం పంపిణీ చేసి మాట్లాడారు. కరోనా జేఎస్1 వైరస్ వల్ల ప్రాణభయం లేనప్పటికి వ్యాప్తి చెందుతున్న క్రమంలో ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, శానిటైజర్‌తో ఎప్పటికప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, సభ్యులు రాము, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాస్కులు ఇస్తున్న రాజశేఖర్

సమస్యలను సమష్టిగా అధిగమించాలి

ఐనవోలు : మండలంలో నెలకొన్న వనరుల కొరత, నీటి సమస్య, మురుగు నీరు, వ్యవసాయ కూలీల కొరత వంటి సమస్యలను రైతులు సమష్టిగా అధిగమించాలని మల్లారెడ్డి విశ్వవిద్యాలయ విద్యార్థులు సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు మండలంలోని సింగారంలో రైతులకు శనివారం అవగాహన కల్పించారు. గ్రామ నక్ష, వనరుల పటం, సమస్యల చెట్టు, కాలక్రమం పటం వంటి పటాలను నేలపైన ఆకర్షణీయంగా చిత్రించి గ్రామంలోని రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో వనరుల కొరత, నీటి సమస్య, మురుగు నీరు, వ్యవసాయ కూలీల కొరత వంటి సమస్యలు ఉన్నాయని రైతులకు వివరించారు. సమస్యలను రైతులు సమన్వయంగా పరిష్కరించుకోవాలని చెప్పారు. సదస్సులో కేవీకే శాస్త్రవేత్తల బృందం, రైతు కమిటీ అధ్యక్షుడు రాజిరెడ్డి, రైతులు హాజరయ్యారు.

‘ఆర్‌ఎంపీ, పీఎంపీ’ జాయింట్ సెక్రటరీగా స్వామిగౌడ్



చెన్నారావుపేట : ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీగా మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన డాక్టర్ కత్తి స్వామిగౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో స్వామిగౌడ్ విలేకరులతో శనివారం మాట్లాడారు. ఆర్‌ఎంపీలకు, పీఎంపీలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి పాటుపడతానని చెప్పారు. ఎన్నికకు సహకరించిన నాయకులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామిగౌడ్‌ను అసోసియేషన్ అధ్యక్షుడు బూరుగు రాజేశ్వర్‌రావు, నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు తడబోయిన స్వామినాథన్, మండల అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, అనిల్, నరేశ్, దేవేందర్, సుధాకర్ అభినందించారు.